జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యూడబ్ల్యూ.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

జాతీయ **వార్త**
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..
జాతీయ వార్త
తెలుగు దినపత్రిక
మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి వెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761
epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

ఆదివారం | 28-07-2024 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 85 పేజీలు: 8 వెల : రూ.7

# అన్న కలకు.. తూట్లు!





* ఎన్టీఆర్ ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో మంజూరైన ఆసుపత్రి
* నిర్లక్ష్యంతో శిథిలమవుతున్న టెక్కలి పాత ఆసుపత్రి భవనాలు
* చోరీ గురవుతున్న లక్షలు విలువైన సామగ్రి
* అసాంఘిక కార్యక్రమాలకు అడ్డా
* వైద్య విధాన పరిషత్ అధికారుల నిర్లక్ష్యం

**టెక్కలి నియోజకవర్గం ప్రజలు మదిలో చిరస్థాయిగా నిలవాలని ఈ ప్రాంత ప్రజలకు అవసరమైన వైద్య సేవలు అందించేందుకు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు నందమూరి తారకరామారావు టెక్కలిలో ఏర్పాటు చేసిన గుర్తులు చెరిగిపోతున్నాయి. అన్న ఎన్టీఆర్ కల కొందరి వల్ల కళగానే మిగిలిపోతోంది. టెక్కలి నియోజకవర్గం ఎమ్మెల్యేగా ఎన్టీఆర్ గెలుపొందిన తర్వాత లక్షల రూపాయలు ఖర్చుతో పాత బస్టాండ్ ఆవరణలో ఆసుపత్రిని ఏర్పాటు చేశారు. ఈ ఆసుపత్రి ప్రస్తుతం అధికారులు నిర్లక్ష్యం వల్ల శిథిలమయ్యే పరిస్థితి దాపురించింది.**

**టెక్కలి, జులై 27 (వార్త):** స్థానిక పాత బస్టాండ్ దగ్గర ఉన్న పాత వైద్య విధాన పరిషత్ జిల్లా ఆసుపత్రి అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారింది. నందమూరి తారక రామారావు టెక్కలి నియోజకవర్గం ప్రజలకు వైద్య సేవలు అందించాలని ఉద్దేశంతో 2002 సంవత్సరంలో ఈ ఆస్పత్రిని మంజూరు చేశారు. 2014 సంవత్సరంలో అప్పటి రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చం నాయుడు 200 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేస్తూ నూతన భవనాలను తెంబూరు రోడ్డులో నిర్మించారు. దీంతో గత





రెండేళ్ల కిందట ఈ ఆసుపత్రి నూతన భవనంలోకి మారిపోయింది. అయితే పాత ఆసుపత్రిని మాత్రం వైద్య విధాన పరిషత్ అధికారులు కనీసం సంరక్షించుకునే ప్రయత్నం కూడా చేయలేదు. ఈ ఆసుపత్రి ప్రాంగణంలో ఎదురుగా ఉన్న భవనాలను ప్రస్తుతం కోర్టు భవన సముదాయం నడుస్తోంది. కొద్దిపాటి మరమ్మతులతో ఈ భవనాలను పూర్తిస్థాయిగా వినియోగంలో తెచ్చారు. అయితే ఈ ఆసుపత్రిలో చాలావరకు విలువైన పరికరాలను వదిలేశారు. ఇప్పటికే ఈ ఆసుపత్రిలోని ఫ్యాన్లు, ఎలక్ట్రికల్ పరికరాలు చోరీకి గురయ్యాయి. అద్దాలు పగలగొట్టి కిటికీలను ఎత్తుకుపోయారు. చాలావరకు సామాన్లను అలాగే వదిలేశారు. ఐరన్ సామాన్లు ఐరన్ కిటికీలు ఐరన్ వస్తువుల జాడే లేదు.

### వైద్య విధాన పరిషత్ నిర్లక్ష్యం

నూతన ఆసుపత్రికి మారిన తర్వాత ఈ ఆసుపత్రిని సంరక్షించడంలో వైద్య విధాన పరిషత్ అధికారులు నిర్లక్ష్యం వహించారని బహిరంగ విమర్శలు వినబడుతున్నాయి. కనీసం ప్రభుత్వానికి చెందిన కోట్లాది రూపాయలు విలువైన భవనానికి తాళాలు కూడా వేయకపోవడం పట్ల తీవ్ర విమర్శలు వినపడుతున్నాయి. ముఖ్యంగా ఆస్పత్రి ప్రధాన రెండు ద్వారాలు కూడా తెరిచే ఉండటంతో అసాంఘిక కార్యక్రమాలకు నిలయంగా మారింది. ఆసుపత్రి మెయిన్ గేట్ తలుపులు కూడా తాళాలు వేయకపోవడం వలన ఈ పరిస్థితి దాపురించిందిజ ఏది ఏమైనా కోట్లాది రూపాయలు విలువైన ఆసుపత్రి భవనంలో విలువైన సామాగ్రి చోరీ గురవుతున్న నేపథ్యంలో అధికారులు స్పందించి ఈ భవనాలను సంరక్షించవలసిన అవసరం ఎంతైనా ఉంది. అన్నగారి కలను నెరవేర్చేందుకు ఆయన గుర్తుగా ఉన్న ఈ ఆసుపత్రిని కొద్దిపాటి మరమ్మతులు చేసి ఏదైనా ప్రభుత్వ కార్యాలయాలకు వినియోగిస్తే బాగుంటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు ఇప్పటికే టెక్కలి పట్టణంలో చాలావరకు ప్రభుత్వ కార్యాలయాలు అద్దె భవనాల్లో నడుస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వ కార్యాలయాల సముదాయంగా ఈ ఆసుపత్రిని భవనాలను ఉపయోగిస్తే ప్రభుత్వానికి అద్దె భారం తగ్గుతుంది. దీనిపై రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు దృష్టి పెట్టాలని పలువురు కోరుతున్నారు.

# పైడిభీమవరం వద్ద.. అంతర్‌జిల్లా.. చెక్‌పోస్టు

* ఇసుక అక్రమంగా తరలిపోకుండా జిల్లా, మండల కమిటీలు * ఉదయం ఆరు నుంచి సాయంత్రం వరకే తరలింపునకు అనుమతి * జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ * జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం

**శ్రీకాకుళం, జులై 27 (వార్త):** ఇసుక అక్రమంగా తరలిపోకుండా జిల్లా, మండల కమిటీలు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశమై ఇసుక రవాణాకు సంబంధించి ధర నిర్ణయంపై ఆయన జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డి, జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్లతో శనివారం సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇసుక అక్రమంగా తరలిపోకుండా మండలాల్లో తహసీల్దార్లు అధ్యక్షతన భూగర్భ గనుల శాఖ, ఎంపిడిఓలు, పోలీసు, ఎస్ఈబిలతో ఒక కమిటీని ఏర్పాటు చేయాలన్నారు. ఇసుక ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 వరకు వాహనాలకు అనుమతి ఉంటుందని చెప్పారు. వెయిటింగ్ చార్జ్ లు లేకుండా రవాణా ధర నిర్ణయించాలన్నారు. రోజుకు 100 ట్రాక్టర్లు ఇసుక సరఫరా చేయాలని ఆదేశించారు. కూపన్లు సరఫరా చేయాలని, ప్రభుత్వం నిర్దేశించిన ధరలకే రవాణా చార్జీలు ఉండాలన్నారు. నాటు బళ్లుతో ఒక దగ్గర నిల్వ చేసి లారీలతో తరలిస్తే లారీ సీజ్ చేస్తామన్నారు. స్థానిక అవసరాలకు సంబంధిత పంచాయతీ కార్యదర్శి ల ద్వారా నాటు బళ్లుతో ఇసుక తీసుకోవచ్చున్నారు. అంతర్జిల్లా సరిహద్దు అయిన పైడిభీమవరం వద్ద చెక్ పోస్టు వద్ద ఏర్పాటు చేయాలని ఆదేశించారు. చెక్ పోస్టు వద్ద రెవెన్యూ, పోలీసు, ఎస్ఈబి శాఖల అధికారులు ఉండాలని ఆదేశించారు. అంతకు ముందు జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ ఇసుకపై ఎస్ఈబి



చేపట్టిన చర్యలను అడుగగా ఒరిస్సా నుండి విశాఖపట్నంకి శ్రీకాకుళం జిల్లా గుండా ఇసుక రవాణా జరుగుతుందని ఎస్ఈబి అదనపు ఎస్పీ గంగాధరం జెసికి వివరించారు. బిల్లులు మోడల్ తెలుసా లేదని అడుగగా క్యూఆర్ కోడ్ ఉంటుందని చెప్పారు. ఆర్డీఓ స్థాయిలో ఎన్ని సమావేశాలు చేశారని అడిగి తెలుసుకున్నారు. గతంలో 63 కేసులు నమోదు చేయడమైనదని, ప్రస్తుతం భూ గర్భగనుల శాఖ పక్కాగా తూకవ వేస్తుందిని డిటిసి చంద్ర శేఖర్ రెడ్డి వివరించారు. ఈ సమావేశంలో భూగర్భ గనుల శాఖ డిడి ఎస్.కె.వి. సత్యనారాయణ, డిటిసి చంద్ర శేఖర్ రెడ్డి, ఎస్ఈబి అదనపు ఎస్పీ గంగాధరం, భూగర్భ గనుల శాఖ ఎడి ఫణి భూషణ్ రెడ్డి, ఉప కలెక్టర్ ఇన్ చార్జ్ శ్రీకాకుళం ఆర్డీఓ అప్పారావు, ఉప కలెక్టర్, టెక్కలి ఇన్ చార్జ్ ఆర్డీఓ సుదర్శన్ దొర, విజిలెన్స్ స్క్వాడ్ కె. వెంకటేశ్వరరావు, డిపిఓ వెంకటేశ్వరరావు, జలవనరుల శాఖ ఎస్ఈ సుధాకర్, ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈ జిజె బెన్హార్, ఆర్డీఓ జియస్ఎల్వీ మంగాదేవి, గ్రౌండ్ వాటర్ డిడి రమణ మూర్తి, ఎంవిఐ గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

### బుడగట్లపాలెం హార్బర్ పనులను ప్రారంభించాలి

బుడగట్లపాలెం సముద్రతీరంలో నిర్మిస్తున్న ఫిషింగ్ హార్బర్ పనులను తిరిగి మొదలు పెట్టాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశించారు. రెవిన్యూ, అటవీ శాఖలు సంయుక్తంగా సర్వే జరిపి హార్బర్ పనులకు అడ్డంకి లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తన చాంబర్లో శనివారం సాయంత్రం ఆయన మత్స్యశాఖ అధికారులతో సమావేశమయ్యారు. ఆగిపోయిన హార్బర్ పనులను ప్రారంభించి ప్రతి 15 రోజులకు ఒకసారి తనకు నివేదిక అందజేయాలని అన్నారు. హార్బర్‌కు ప్రత్యేకంగా రోడ్డును కూడా నిర్మించాలని చెప్పారు. జిల్లాలో అమలు అవుతున్న ప్రధాన మంత్రి మత్స్య సంపద పథకం ప్రగతిని అడిగి తెలుసుకున్నారు. మత్స్యశాఖ జేడీ పి.శ్రీనివాసరావు, ఏడీ గోవిందరావు, పలువురు ఫిష్ డెవలప్మెంట్ అధికారులు సమీక్షకు హాజరయ్యారు.

జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం





## ఎస్పీ, కలెక్టర్, జేసీని కలిసిన ఎమ్మెల్యే బగ్గు

**జలుమూరు, జులై 27 (వార్త):** ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డిని నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజకవర్గ సమస్య లను పరిష్కరించాలని కలెక్టర్‌ను కోరారు. అలాగే జేసీని కూడా కలిశారు.



# పర్యావరణాన్ని కాపాడుదాం

**పలాస, జులై 27 (వార్త):** పర్యావరణాన్ని కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వక్తలు కోరారు. శనివారం కాశీబుగ్గ సాయి కాలనీలోని ఎంపీయూపీ స్కూల్‌లో గ్రీన్ ఆర్మీ ఆధ్వర్యంలో బాదం, కదంబ, జామ తదితర మొక్కలను నాటారు. ఈ సందర్భంగా గ్రీన్ ఆర్మీ అధ్యక్షుడు బోనెల గోపాల్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలన్నారు. నాటిన మొక్కలను సంరక్షించుకోవాలని సూచించారు. హెచ్‌ఎం ప్రేమ్ చందు మాట్లాడుతూ పిల్లల ద్వారా కిచెన్ గార్డెన్, బడి తోట ఆర్గానిక్ ఫార్మింగ్ ఏర్పాటు చేసి పిల్లలకు అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు గౌరీ శంకర్, శ్రీనివాస రావు, ప్రసాదరావు, ఢిల్లీ శ్వరరావు, కామేశ్వరరావు, బాలమ్మ, జయమ్మ, వరలక్ష్మి, కార్యదర్శి బీటీ రావు, గ్రీన్ ఆర్మీ సభ్యులు నూకల హేమ, నక్క అనిల్ కుమార్, దిలీప్ పాల్గొన్నారు.



## పర్యావరణం పరిరక్షణపై ర్యాలీ

**గార, జులై 27 (వార్త):** కళింగపట్నం, పెద్దపల్లిపేట ఎంపీపీ స్కూలులో శిక్ష సప్తాహ్ కార్యక్రమంలో భాగంగా శనివారం విద్యార్థులతో కలిసి పర్యావరణ పరిరక్షణపై ర్యాలీ నిర్వహించారు. పరిసరాలను శుభ్రంగా ఉంచాలని, పర్యావరణాన్ని కాపాడుకోవాలని ఆయా పాఠశాలల హెచ్‌ఎంలు సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## మొక్కలతోనే పర్యావరణ పరిరక్షణ

**మందస, జులై 27 (వార్త):** ప్రతీ ఒక్కరూ విధిగా మొక్కలు నాటాలని, మొక్కలతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యమని కొత్తపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎస్.గణేశ్వర రావు అన్నారు. పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు జి.భీమారావు, ఎం.లక్ష్మణరావు, ఎస్.కిరణ్ కుమార్, ఎస్.అబ్రహం, ఎం.చిత్రసేను, జి.గోపాలకృష్ణ, ఎం.దామోదరం, బి.రమేష్ పాల్గొన్నారు.



## పర్యావరణాన్ని పరిరక్షించండి

**కంచిలి, జులై 27 (వార్త):** పర్యావరణం పరిరక్షణ అందరి బాధ్యతని జాడుపూడి మాజీ సర్పంచ్ పిలక చిన్నబాబు అన్నారు. శనివారం జాడుపుడి గ్రామంలోగల ప్రాథమిక ఉన్నత పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచం కాలుష్యంలో పేరుకుపోయిందని ,దీనిని నివారించాలంటే ప్రతి ఒక్కరు తమవంతుగా ఒక మొక్కను నాటాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పిలక నీలాంబరం, పిలక కూర్మారావ్, బోయిన శెట్టి జగన్నాయకులు, గేదెల జగ్గారావు, గ్రామ యువకులు పాల్గొన్నారు.





## రెవెన్యూ అక్రమాలపై నిలదీత

**పోలాకి, జులై 27 (వార్త):** ఇళ్ల పట్టాలు మంజూరులో రెవెన్యూ అధికారులు చేసిన అక్రమాలపై పోలాకి, నరసాపురం యువజన సంఘం సభ్యులు నిలదీశారు. గ్రామ సచివాలయం, తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నరసాపురం వద్ద ఇటీవల మంజూరు చేసిన జగనన్న లే అవుట్లో చాలా అక్రమాలు జరిగాయని ఆరోపించారు. వీఆర్‌ఓ, డీటీ కలిసి అక్రమాలకు పాల్పడ్డారని, గ్రామంలో అర్హులకు ఇవ్వకుండా పక్క గ్రామాల వారికి మంజూరు చేశారన్నారు. ఈ విషయంపై నెలరోజుల నుంచి రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోలేదన్నారు. ఇందిరానగర్ కాలనీలో నీళ్ల ట్యాంకు ఆవరణలో 126 సర్వే నెంబర్లో రోడ్డుకు ఆనించి ఉన్న స్థలం కూడా గుట్టుచప్పుడు కాకుండా ఎవరికో ఇచ్చేశారన్న ప్రచారం ఉందన్నారు. ఈ అక్రమాలను సోమవారం జడ్పీలో నిర్వహించే మీకోసంలో ఫిర్యాదు చేస్తామన్నారు.

## జలుమూరు తహశీల్దార్‌కు సన్మానం

**జలుమూరు, జులై 27 (వార్త):** జలుమూరు తహశీల్దార్ నాగమ్మకు బదిలీ అయిన సందర్భంగా తహశీల్దార్ కార్యాలయంలో సిబ్బంది సన్మానించారు. ఆమెకు అల్లూరి సీతారామరాజు జిల్లాకు బదిలీ అయింది. ఎన్నికల సమయంలో ఇక్కడకు బదిలీపై వచ్చిన ఆమెను ఎన్నికల అనంతరం తిరిగి సొంత జిల్లాకు బదిలీ చేస్తూ ఆదేశాలు జారీ అయ్యాయి.

## డీజిల్ పంపుసెట్లు చోరీపై కేసు

**జలుమూరు, జులై27 (వార్త):** జలుమూరు మండల పరిధిలోని వంశధార కాలువ గట్లు, చెరువు గట్లపై డీజిల్ పంపుసెట్లు ఇటీవల చోరీకి గురయ్యాయి. కరకవలస గ్రామానికి చెందిన రైతు పేడాడ రామారావు తన ఇంజను పోయిందని జలుమూరు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ కె.మధుసూదనరావు తెలిపారు.

## జీవో 217 రద్దు పట్ల మత్స్యకారుల హర్షం

**వజ్రపుకొత్తూరు, జులై 27 (వార్త):** జీవో నెంబర్ 217ను రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేయడం పట్ల రాష్ట్ర మత్స్య కార సంఘ ప్రతినిధి, భావనపాడు మాజీ సర్పంచ్ అల్లుపల్లి పోతయ్య కృతజ్ఞతలు తెలిపారు. ఈ జీవో అమలైతే సంప్రదాయ మత్స్యకారుల జీవన భృతి కోల్పోయే అవకాశం ఉందని తెలిపారు. ఎన్నికల ప్రచారంలో మత్స్య కారులకు ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం ఈ జీవోను రద్దు చేసిందన్నారు.

## లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపితే చర్యలు
### సీఐ ప్రసాదరావు



**నరసన్నపేట, జులై27 (వార్త):** లైసెన్సు లేకుండా ఎవరైనా వాహనాలు నడిపినా, మైనర్లకు వాహనాలు ఇచ్చినా చర్యలు తప్పవని నరసన్నపేట సీఐ బి.ప్రసాదరావు హెచ్చరించారు. శనివారం నరసన్నపేట ప్రధాన రహదారిలో పలు వాహనాలను తనిఖీ చేశారు. వాహనచోదకులకు సంబంధించిన లైసెన్సు, వాహన పత్రాలను పరిశీలించారు. సరైన పత్రాలు లేనివారికి అపరాధ రుసుం విధించారు. బైక్‌లు నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. మైనర్లు వాహనాలు నడిపితే వారి తల్లిదండ్రులపై కేసులు పెడతామని, వాహనాన్ని సీజ్ చేస్తామన్నారు. ఆయన వెంట పోలీసు సిబ్బంది ఉన్నారు.

## నరసన్నపేట పీఎస్ ఎస్పీ తనిఖీ

**నరసన్నపేట, జులై 27 (వార్త):** నరసన్నపేట పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వర రెడ్డి శనివారం సందర్శించి రికార్డులు పరిశీలించారు. సిబ్బందితో మాట్లాడుతూ దత్తత గ్రామాలపై దృష్టి సారించాలని, రాత్రివేళ గస్తీ పెంచాలన్నారు. విమర్శలు రాకుండా విధులు నిర్వహించాలని సూచించారు.



# మాదక ద్రవ్యాలతో జీవితాలు నాశనం




**టెక్కలి, జులై 27 (వార్త):** మాదక ద్రవ్యాలు తీసుకోవడం వల్ల జీవితాలు నాశనం అవుతాయని టెక్కలి జూనియర్ సివిల్ జడ్జి ఎస్.హెచ్.ఆర్.తేజ చక్రవర్తి మల్ల అన్నారు శనివారం టెక్కలి పట్టణంలోని ఎస్‌వీఆర్‌కే జూనియర్ కళాశాలలో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో జడ్జి మాట్లాడుతూ మాదకద్రవ్యాలు తీసుకోవడం సరదాగా మొదలయి చివరికి బానిసగా మార్చుతుందని తెలిపారు. డ్రగ్స్ కోసం నేరాలు చేసేందుకు కూడా వెనుకాడరని, చివరికి ఆత్మహత్యలకు కూడా పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టెక్కలి కోర్టు న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు డి.వివేకానంద, కళాశాల కరెస్పాండెంట్ ఎ. ఉమామహేశ్వరరావు, ప్రిన్సిపాల్ ఎం.మోహనరావు, టెక్కలి అర్బన్ ఎస్ఐ వి.వెంకటేశ్వరరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సత్ప్రవర్తనతో మెలగాలి

**నరసన్నపేట, జులై 27 (వార్త):** క్షణికావేశంలో తప్పుచేసి ముద్దాయిగా మారిన వారు తిరిగి సత్ప్రవర్తన కలిగి సంఘంలో మంచి వ్యక్తులుగా మెలగాలని నరసన్నపేట జూనియర్ సివిల్ జడ్జి చందక హరిప్రియ అన్నారు. శనివారం నరసన్నపేట మండల కేంద్రంలోని స్థానిక సబ్ జైలును ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా జైల్లో ఉన్న ముద్దాయిలతో ఆమె మాట్లాడారు. మౌలిక వసతులు అందుతున్నది లేనిది అడిగి తెలుసుకున్నారు.




# పాఠశాల అభివృద్ధిలో.. మేము సైతం..!

**మందస, జులై 27 (వార్త):** శ్రీరాజాశ్రీనివాస స్మారక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎంతో చరిత్రను సొంతం చేసుకుంది. విద్యాబుద్ధులు నేర్పిన తమ విద్యాలయం శిథిలావస్థకు చేరుకోవడంతో ఆ చదువులమ్మను బాగు చేయడానికి మేము సైతం అంటూ పూర్వ విద్యార్థులు ముందుకు వస్తున్నారు. 2001-2001 సంవత్సరంలో 10వ తరగతి చదువుకున్న విద్యార్థులు పాఠశాల ఐకానిక్ భవనం పునరుద్ధరణకు లక్ష రూపాయలు అందజేశారు. మందస హైస్కూలు ఓల్డ్ బిల్డింగ్ రెనోవేషన్ ఫోరం వాట్సాప్ అడ్మిన్ ప్రొఫెసర్ పట్నాల మోహనరావు ఆచారికి ఈ నిధులు అందజేశారు. కార్యక్రమంలో సిందిరి జగన్నాథరావు, కుప్పాయి గోపాలరావు, రవికుమార్ మహంతి, దక్కత సంతోష్, మామిడి చిరంజీవి, శంకర మహరణ, ఎస్.సూర్యారావు, నిమ్మన సురేష్, టి.హేమసుందర్, బత్తుల మురళీ, బమ్మిడి శాంతిలత, కనగల భారతి, కృష్ణకుమారి, జ్యోతి, హెచ్‌ఎం రవికుమార్, శిస్టు సోమనాథ్, ప్రభాకర్ పట్నాయిక్, రవీంద్ర, దువ్వ జగదీష్, ఎంపీటీసీ కంచిబెహరా తదితరులు పాల్గొన్నారు.



జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## సీఎం చంద్రబాబుని కలిసిన సిరిపురం

**ఎల్ఎన్‌పేట, జులై 27 (వార్త):** ఢిల్లీలో నిర్వహించిన నీతి అయోగ్ గవర్నింగ్ కౌన్సిల్ సమావేశానికి వెళ్లిన ముఖ్యమంత్రి చంద్రబాబుని పాతపట్నం బీజేపీ నేత సిరిపురం తేజేశ్వరరావు శనివారం కలిసి పుష్పగుచ్చం ఇచ్చి అభినందనలు తెలిపారు. పాతపట్నం నియోజకవర్గ సమస్యలను సీఎం దృష్టికి తీసుకువెళ్లారు. వాటికి సీఎం సానుకూలంగా స్పందించినట్టు సిరిపురం తేజేశ్వరరావు తెలిపారు.



## కలాం తొమ్మిదో వర్ధంతి

**పలాస, జులై 27(వార్త):** పలాసలోని ఇందిరాగాంధీ చౌక్ వద్ద శనివారం డాక్టర్ అబ్దుల్ కలాం తొమ్మిదో వర్ధంతిని బీజేపీ నాయకులు నిర్వహించారు. బీజేపీ రాష్ట్ర మైనార్టీ అధ్యక్షుడు ఎండీ ఫైయజ్ అహ్మద్ ఘని ఆధ్వర్యంలో కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. శాస్త్రవేత్తగా, రాష్ట్రపతిగా దేశానికి కలాం చేసిన సేవలను వక్తలు వివరించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు చంద్రశేఖర్‌రావు, రజినీకాంత్, రవి కుమార్ పట్నాయక్, జనసేన నాయకుడు చిట్టి బాబు, బిజెపి పట్టణ నాయకులు వైశ్యరాజుతో పాటు తిరుమల, సురేష్, గోపాల్, యువత పాల్గొన్నారు.

## ఉపాధి హామీ క్షేత్ర సహాయకుడి రాజీనామా

**సారవకోట, జులై 27 (వార్త):** గొర్రిబంద గ్రామానికి చెందిన ఉపాధి హామీ పథకం క్షేత్ర సహాయకుడు దాసరి రాజేశ్ తన ఉద్యోగానికి రాజీనామా చేశాడని ఏపీవో నారాయణరావు తెలిపారు. అనారోగ్య కారణాలతో రాజీనామా చేస్తున్నట్టు తెలిపాడన్నారు. కాగా, ఉపాధి పనుల్లో అవకతవకలకు రాజేష్ పాల్పడినట్టు కొందరు ఇటీవల కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. దీనిపై ఏపీడీ బి.మురళీకృష్ణ విచారణ కూడా చేపట్టారు.

## ముద్ద చర్మవ్యాధి నివారణకు టీకాలు



**శ్రీకాకుళం రూరల్, జులై 27 (వార్త):** కిష్టప్పపేట గ్రామ పంచాయతీ పరిధిలో పశువులకు లంపి స్కిన్ టీకాల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ ఎం.పి.పి గొండు జగన్నాధరావు, సర్పంచ్ అరస వల్లి సత్యవతి, గ్రామ పెద్దలు శ్యామ్, విశ్వేశ్వరరావులు పాల్గొన్నారు. కార్యక్రమంలో సింగుపురం డా.తిరుపతిరావు , పశు వైద్య సిబ్బంది ఎస్. స్వాతి, ఎన్. అర్జున్, ఎ. అజిత్,కె. మోహన్ పాల్గొన్నారు.

## టెట్, డీఎస్సీ పరీక్షలకు కొరికాన అకాడమి ఉచిత శిక్షణ

**పాతపట్నం, జులై 27 (వార్త):** కొరికాన కాంపిటేటివ్ అకాడమీ ఆధ్వర్యంలో టెట్, డీఎస్సీ పరీక్షలకు ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్టు కొరికాన భవాని తెలిపారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు శిక్షణ ఇస్తారన్నారు. ఆగస్టు 9 నుంచి తరగతులు ప్రారంభం కానున్నాయని తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులు ఈ శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## గొండు శంకర్ విజయం స్ఫూర్తిదాయకం

**శ్రీకాకుళం టౌన్, జులై 27 (వార్త):** యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ శ్రీకాకుళం ప్రతినిధులు ఎమ్మెల్యే గొండు శంకర్‌ను విజయవాడలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సోసియేషన్ గౌరవ అధ్యక్షుడు బిక్షమయ్య గురూజీ మాట్లాడుతూ గొండు శంకర్ విజయం స్ఫూర్తిదాయకమన్నారు. యోగా చేయడం వల్ల క్రమశిక్షణ అలవడుతుందన్నారు. ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ సెప్టెంబర్ లో నిర్వహించే రాష్ట్ర పోటీలను శ్రీకాకుళంలో నిర్వహించేలా అసోసియేషన్ ప్రతినిధులతో చర్చిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షురాలు రాధిక, భారత స్వామి మాన్ ట్రస్ట్ రాష్ట్ర అధ్యక్షులు జొన్నలగడ్డ శ్రీనివాసులు, సెక్రటరీ పి ప్రేమ్ కుమార్, కార్యాలయ కార్యదర్శి డి దుర్గారావు, కోశాధికారి రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



# విద్యుత్ బిల్లులు చెల్లించేదెలా?

*** గిరిజన గ్రామాల్లో నెట్వర్క్ సమస్య * సిగ్నల్స్ అందక పని చేయని ఫోన్లు * ఈపీడీసీఎల్ యాప్‌తో ఇబ్బందులు**

**సీతంపేట, జులై 27 (వార్త):** కరెంట్ బిల్లుల చెల్లింపు కోసం తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ(ఈపీడీసీఎల్) తీసుకొచ్చిన కొత్త యాప్‌తో గిరిజనులు ఇబ్బందులు పడుతున్నారు. గిరి శిఖర గ్రామాల్లో ఫోన్లకు సరిగా సిగ్నల్స్ అందక ఆ యాప్ ద్వారా విద్యుత్ బిల్లులు చెల్లించలేకపోతున్నారు. ఫోన్ పే, గూగుల్ పే, పేటీఎం వంటి యూపీఐ యాప్ ద్వారా విద్యుత్ బిల్లులు చెల్లించవద్దని ఆర్బీఐ మార్గదర్శకాలు జారీ చేసిన విషయం తెలిసిందే. దీంతో థర్డ్ పార్టీ యాప్‌లతో సంబంధం లేకుండా వినియోగదారులు విద్యుత్ బిల్లులు చెల్లించేందుకు గాను ఈపీడీసీఎల్ ఇప్పటికే ఈస్ట్రన్ పవర్ పేరిట ఓ యాప్‌ను రూపొందించింది. ఈ యాప్‌ను ఉపయోగించి ఫోన్ పే, గూగుల్ పే, పేటీఎం తదితర థర్డ్ పార్టీ యాప్‌ల ద్వారా బిల్లులు చెల్లించాలని స్పష్టం చేసింది. ఆ దిశగా ప్రజలకు, వినియోగదారులకు అవగాహన కల్పించాలని సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. అయితే, సీతంపేట మండలంలో అనేక గిరిజన గ్రామాలకు నెట్వర్క్ సౌకర్యం లేదు. దీనివల్ల ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందడానికే పలు ఇబ్బందులు పడుతున్నారు. అయితే, విద్యుత్ శాఖ కొత్తగా రూపొందించిన యాప్‌ను డౌన్లోడ్ చేసుకోవాలంటే ఆండ్రాయిడ్ ఫోన్లు తప్పనిసరిగా ఉండాలి. ఈ ఫోన్లు గిరిజనుల వద్ద లేవు. రూ.10 వేల వరకు ఖర్చు చేసి వాటిని కొనుగోలు చేసుకోలేని పరిస్థితి గిరిజనులది. గిరిజన ప్రాంతాల్లో ఎస్సీ, ఎస్టీ కులాలకు 200 యూనిట్లు వరకు ఉచిత విద్యుత్ కల్పిస్తూ ప్రభుత్వం చర్యలు తీసుకుంది. అయినప్పటికీ చాలా వరకు విద్యుత్ బిల్లులు వస్తుండడంతో వాటిని చెల్లించడానికి వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వారానికి ఒకసారి వచ్చి దోనుబాయి, సీతంపేట విద్యుత్ సబ్ స్టేషన్లకు వచ్చి బిల్లులు చెల్లించుకొనే వెసులుబాటు ఉంది. అయినప్పటికీ సుదూర కొండ శిఖర ప్రాంతాలకు చెందిన వారు విద్యుత్ బిల్లులు కట్టడానికి కిందకు దిగేందుకు ఇబ్బందులు



పడుతున్నారు. మరోపక్క యాప్ ఎలా వినియోగించాలి అనే దానిపై విద్యుత్ సిబ్బంది కనీసం అవగాహన కార్యక్రమాలు కూడా నిర్వహించలేదు. దీంతో ఏజెన్సీలో విద్యుత్ బిల్లులు చెల్లింపుపై గందరగోళం నెలకొంది. ఈ విషయమై ట్రాన్స్కో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గోపాలకృష్ణమూర్తిని వివరణ కోరగా విద్యుత్ బిల్లుల చెల్లింపునకు సంబంధించి గ్రామాల్లో కలెక్షన్ ఏజెంట్లు ఉన్నారని, వారి వద్ద చెల్లించవచ్చని చెప్పారు. లేనిపక్షంలో ఆండ్రాయిడ్ ఫోన్లు ఉన్న వారి నుంచి ఆన్లైన్ పేమెంట్లు చేసుకొనే వీలుందని తెలిపారు.

# నేటి నుంచి డిపార్ట్‌మెంట్ టెస్ట్

*** జిల్లాలో 6 పరీక్ష కేంద్రాలు**
*** హాజరు కానున్న 1715 మంది అభ్యర్థులు**
*** పగడ్బంధీగా ఏర్పాట్లు చేయాలి**
*** జిల్లా రెవెన్యూ అధికారి గణపతి రావు**

**శ్రీకాకుళం టౌన్, జులై 27(వార్త):** శాఖాపరమైన పరీక్షలు నిర్వహణకు పగడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి ఎం.గణపతిరావు అధికారులను ఆదేశించారు. జిల్లా రెవెన్యూ అధికారి చాంబర్లో ఈ నెల 28 నుండి ఆగస్టు 2 వరకు 6 రోజుల పాటు శాఖాపరమైన పరీక్షలు నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో 3 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామని, 1715 మంది ఉద్యోగులు హాజరుకానున్నట్లు వివరించారు. ఉదయం 10 గంటలు నుండి 12 గంటల వరకు, మధ్యాహ్నం 3 నుండి 5 గంటల వరకు ఆబ్జెక్టివ్ టైప్‌లో పరీక్ష ఉంటుందన్నారు. అలాగే ఉదయం 10 గంటల నుండి 1 గంట వరకు, మధ్యాహ్నం 3 గంటల నుండి 6 గంటల వరకు డిస్క్రిప్టివ్ ఉంటుందని చెప్పారు. అభ్యర్థులు పరీక్ష కేంద్రాలకు ఉదయం 8.30 గంటలకు, మధ్యాహ్నం 1.30 గంటలకు ముందుగానే చేరుకోవాలని పేర్కొన్నారు. శ్రీ శివాని ఇంజనీరింగ్ కళాశాల, శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ, కోర్ టెక్నాలజీస్ (నరసన్నపేట)కళాశాలలో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వివరించారు. గుర్తింపు కార్డులు తప్పనిసరిగా ఉండాలని చెప్పారు. ప్రధమ చికిత్స ఏర్పాట్లు చేయాలని వైద్యాధికారులను ఆదేశించారు. విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని సంబంధిత అధికారులకు తెలిపారు. చీఫ్ సూపరింటెండెంట్లు దృష్టి సారించాలన్నారు. ముందుగానే సిటింగ్ ఏర్పాట్లు, వెలుతురు ఉందా లేదా చూడాలని సూచించారు. సెల్ ఫోన్లు తీసుకురావద్దని చెప్పారు. సర్వీసు రూల్స్ పుస్తకాలు మాత్రమే తీసుకురావాలని చెప్పారు. పరీక్ష కేంద్రాలకు గంట ముందే చేరుకోవాలని, ఎలక్ట్రానిక్ వస్తువులు తీసుకురావద్దన్నారు. ఈ సమావేశంలో ఎపిపిఎస్సీ అసిస్టెంట్ సెక్రెటరీ బి.సిహెచ్.ఎన్.కుమార్ రాజా, అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ ఎం.శివప్రసాద్, పరీక్షల నిర్వహణకు సంబందించిన శాఖల అధికారులు, సిబ్బంది ఆయా కళాశాలల ప్రిన్సిపాల్స్, సెక్షన్ ఇన్ఛార్జ్ లు, తదితరులు పాల్గొన్నారు.



# పలు కుటుంబాలకు రెడ్డి శాంతి పరామర్శ

**ఎల్ఎన్‌పేట, జులై 27(వార్త):** కొమ్మువలస గ్రామ సర్పంచ్ రెడ్డి సీతారాం తల్లి ఇటీవల మరణించడంతో ఆయన కుటుంబ సభ్యులను పాతపట్నం మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి శనివారం పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు, అలాగే ముంగెన్నపాడు గ్రామ సర్పంచ్ యారబాటి గణపతిరావు తల్లి అప్పమ్మ ఇటీవల మరణించడంతో ఆయన కుటుంబ సభ్యులను సైతం పరామర్శించారు. ఆమె వెంట మండల వైకాపా అధ్యక్షులు పెనుమజ్జి విష్ణు, మాజీ ఎంపీపీ ప్రతినిధి శిమ్మ సాంబశివరావు ఉన్నారు.



## మాజీ ఎమ్మెల్యే పరామర్శ

**కొత్తూరు, జులై 27 (వార్త):** కంఠమనుగూడలోని ఎంపీపీ సవర సావిత్రి భర్త రమేష్ ఇటీవల అనారోగ్యానికి గురయ్యాడు. ఇంటివద్దే చికిత్స పొందుతున్నాడు. వారి ఇంటికి వెళ్లి మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి శనివారం వెళ్లి పరామర్శించారు. అలాగే కుంటిబద్ర గ్రామానికి చెందిన జెడ్పీటీసీ కామక భాగ్యలక్ష్మి మామ కామాక దాలయ్య అనారోగ్యంతో బాధ పడుతున్నందున ఆమె ఇంటికి వెళ్లి పరామర్శించారు. మెట్టూరు మాజీ సర్పంచ్ బర్రి గోవింద్ భార్య సరస్వతి మృతి చెందడంతో మెట్టూరులో వారి స్వగృహానికి రెడ్డి శాంతి వెళ్లి పరామర్శించారు. అలాగే కలిగాం గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు పాపారావుకు బైక్ ప్రమాదం జరిగినందున దెబ్బలు తగిలి చికిత్స పొందుతున్నాడు. ఆయనను కూడా పరామర్శించారు. ఆమె వెంట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ప్రతినిధి గోగుల వరప్రసాద్ నాయుడు, చింతాడ సూర్యనారాయణ, బూరెల శ్రీను, కుంచాల నూకరాజు, సవిరిగాన ప్రదీప్, మెట్టూరు సర్పంచ్ ప్రతినిధి మొజ్జాడ చక్రపాణి, కుంటిభద్ర సర్పంచ్ అగతముడి రంజిత్, వనుమ లక్ష్మి నారాయణ, అగతముడి నాగేశ్వర రావుతో పాటు మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం





## టి.బరంపురంలో ఉచిత వైద్య శిబిరం

**ఇచ్ఛాపురం, జులై 27(వార్త):**టి బరంపురం పంచాయతీ కార్యాల యంలో ఆంధ్ర, ఒడిశా రాష్టాలకు సంబందించిన రోగులకు శనివారం శ్రీకాకుళం జెన్స్ హాస్పిటల్ వైద్యుల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఇచ్ఛాపురం ఎంపీపీ బోర పుష్ప, స్థానిక సర్పంచ్ కారింగి త్రినాథరెడ్డి, డాక్టర్ ఎం గీతిక లేఖ్య, డాక్టర్ లాహిరి, డాక్టర్ భార్గవి, మేనేజర్ బి చిన్నారావు, ఎన్ ఉమా, జి గోపి, బి లోకేష్, తిప్పన ధనుంజయ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### యువత ఉపాధికి..

# సమగ్ర నైపుణ్యాభివృద్ధి ప్రణాళిక

### జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

**శ్రీకాకుళం టౌన్, జులై 27 (వార్త):** యువతకు ఉపాధి కల్పనే ధ్యేయంగా నైపుణ్యాభివృద్ధికి సమగ్ర ప్రణాళిక సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. జిల్లా స్కిల్ డెవలప్‌మెంట్ యాక్షన్ ప్లాన్‌లపై చర్చించేందుకు కలెక్టరేట్‌లో శనివారం నిర్వహించిన కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. యువత ఆకాంక్షలకు అనుగుణంగా నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాల్సిన అవసరాన్ని చెప్పారు. జిల్లాలో డిమాండ్ ఉన్న కోర్సులను గుర్తించాలని పరిశ్రమలు, ఉపాధి, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ సహా వివిధ శాఖల అధికారులను ఆయన ఆదేశించారు. భారీ, మధ్యతరహా, చిన్న పరిశ్రమలలో ఉపాధి అవకాశాలు ఇప్పటికే మ్యాప్ చేశారని, పరిశ్రమ ఆధారిత నైపుణ్య శిక్షణను అందించడం, నైపుణ్యం కలిగిన యువతను ఉపాధి అవకాశాలతో అనుసంధానించడానికి తరచుగా జాబ్ మేళాలు నిర్వహించడంపై దృష్టి పెట్టాలని సూచించారు. భవిష్యత్తు అవసరాల దృష్ట్యా మూలపేట పోర్టు, ఇంకా జిల్లాలో ప్రధాన పరిశ్రమలు, కంపెనీలు, వ్యాపార సంస్థలతో కలిసి వారి నిర్దిష్ట అవసరాలకు అనుగుణంగా నైపుణ్య శిక్షణా కార్యక్రమాలను రూపొందించాలని, శిక్షణ పొందిన వ్యక్తులు తగిన ఉద్యోగాలు పొందేలా ప్రణాళిక ఉండాలన్నారు. ఇటీవల గ్రాడ్యుయేట్‌లను లక్ష్యంగా చేసుకోవడంతో పాటు, ఎలక్ట్రీషియన్‌లు, వైర్‌మెన్‌లు, మోటార్ మెకానిక్‌లు, ప్లంబర్లు, మేసన్‌లు,



కార్పెంటర్‌లు, కుట్లు అల్లికలు వంటి వివిధ ట్రేడ్‌ల కోసం ఈ ప్రణాళికలో శిక్షణ ఉంటుందని, స్వయం ఉపాధి లేదా ప్రత్యక్ష ఉద్యోగ నియామకాలకు దారి తీసే సమగ్ర శిక్షణను అందించడమే లక్ష్యంగా పని చేస్తున్నామని ఆయా శాఖల అధికారులు తెలిపారు. జిల్లా స్కిల్ డెవలప్‌మెంట్ అధికారి పిబి. సాయి శ్రీనివాస్, డీఆర్‌డీఏ పీడీ కిరణ్ కుమార్, జిల్లా పరిశ్రమల అధికారి జే.ఉమామహేశ్వరరావు, సీడాప్ జేడీఎం ఎస్వి.రమణ మూర్తి, ఎల్‌డీఎం ఎం.కిరణ్ కుమార్, డీఎస్డివో శ్రీధర్, సెట్ శ్రీ సీఈఓ బి.వి.ప్రసాదరావు, మెప్మా పీడీ ఎం.కిరణ్ కుమార్, తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.



## డీలర్ కుటుంబానికి ఆర్థిక సాయం

**సంతబొమ్మాళి, జులై 27(వార్త):** ఇటీవల మృతి చెందిన ఆకాశలక్కవరం డీలర్ సింహాచలం కుటుంబానికి పలువురు డీలర్లు శనివారం ఆర్థిక సాయం అందించారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు కింజరాపు అచ్చెన్నాయుడు సూచనల మేరకు సంతబొమ్మాళి, కోటబొమ్మాళి మండలాలకు చెందిన డీలర్లు మృతి చెందిన డీలర్ కుటుంబానికి సహకారం అందించేందుకు ముందుకొచ్చారు. ఈ మేరకు సేకరించిన రూ.62300లను పలువురు డీలర్‌లు బాధిత కుటుంబ సభ్యులకు అందించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరింగి రామారావు, కొండాల చిట్టయ్య, పివి రమణ, బుడ్డపు దాలయ్య రెడ్డి, భోగి రాజు, ఊట్ల లక్ష్మి, తంగి అన్నపూర్ణ, ఎస్ రామారావు, యు శ్రీరాములు, అలాగే కోటబొమ్మాళి మండలం డి రామారావు, పి అప్పారావు, వై వెంకట్రావు, కే వెంకటరమణ, డి చిన్నారావు, కే రాజన్న, సిహెచ్ గౌరి నాయుడు, పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి జన సైనికుల వితరణ



**ఇచ్ఛాపురం, జులై 27(వార్త):** లొద్దపుట్టికి చెందిన రోకాళ్ల మోహనరావు ఇటీవలే మరణించటంతో భార్య రాధిక, 12 సంవత్సరాల పాప కోసం 54 వేల రూపాయలను పోస్ట్ ఆఫీస్‌లో ఫిక్సెడ్ డిపాజిట్ చేయించి గాంధీవీధి జనసైనికులు ఆదుకున్నారు. పాస్ బుక్‌లను జనసేన నాయకులు దాసరి రాజు, లొద్దపుట్టి జన సైనికులు, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఆ కుటుంబానికి అందజేశారు.

## మైనర్ డ్రైవింగ్.. చట్ట రీత్యా నేరం

**శ్రీకాకుళం క్రైం, జులై 27 (వార్త):** మైనర్లు వాహనాలను డ్రైవింగ్ చేస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని అదనపు ఎస్పీ జి.ప్రేమ్ కాజల్ తెలిపారు. లైసెన్స్ కలిగివున్న ఉన్న వారు ద్విచక్ర వాహనాల నడపాలని కోరారు. శనివారం ట్రాఫిక్ పోలీసులు ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో గల ఆర్ట్స్ కాలేజీలో అధ్యాపకులు, విద్యార్థులతో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మైనర్ డ్రైవింగ్, మాదక ద్రవ్యాల వలన కలిగే అనర్థాలు గురించి తెలియజేశారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐ అవతారం, ఎస్ఐలు మెట్ట సుధాకర్, సందీప్ కుమార్, గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ పి.దుర్గారావు, గర్ల్స్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ ఎస్.కృష్ణవేణి, ఆమదాలవలస జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ బి.శ్యామ సుందరరావు, జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్లు పాల్గొన్నారు.



## కళాకారుడు ఎంకె రావు పుట్టిన రోజు వేడుకలు

**ఇచ్ఛాపురం, జులై 27(వార్త):** గ్రామదేవత స్వేచ్ఛావతి అమ్మవారి ఆలయ ప్రాంగణంలో శనివారం ఉత్తరాంధ్ర ఘంటసాల గాయకుడు యం.కె.రావు 68 పుట్టినరోజు వేడుకలను స్థానిక కళాకారులు నిర్వహించారు. కార్యక్రమం లో మణి కుమారి, లావణ్య, హేమ సుందర్, మణి పట్నాయక్, కరగాన భైరిస్వామి, జయమ్మ, కాళ్ల భైరిస్వామి, కాళ్ల ధనుంజయ్ తదితరులు పాల్గొన్నారు.

## మానవాళి మనుగడకు మొక్కలు నాటాలి




**ఇచ్ఛాపురం, జులై 27(వార్త):**మానవాళి మనుగడకు, పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలని కొలిగాం మెడికల్ ఆఫీసర్ కళ్యాణి చెప్పారు. కొలిగాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. హెచ్ఎం నరేంద్ర నాథ్ పట్నాయక్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయంలో జేసీఐ క్లబ్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. అధ్యక్షులు షణ్ముఖరావు గోరు డిల్లేసు, నవీన్ కుమార్, స్వరూప్ కుమార్, శ్రవణ్ కుమార్, కస్తూరిబా సిబ్బంది పాల్గొన్నారు.

## విధులు సక్రమంగా నిర్వహించకపోతే చర్యలు

**సంతబొమ్మాళి, జులై27(వార్త):** గ్రామ సచివాలయ సిబ్బంది తప్పనిసరిగా సమయపాలన పాటిస్తూ విధులు నిర్వహించాలని నరసాపురం సచివాలయ సిబ్బందికి ఎంపీడీవో ప్రేమలీల ఆదేశించారు. శనివారం పలు పత్రికల్లో వచ్చిన కథకాలను ఆమె స్పందించారు. శనివారం నరసాపురం సచివాలయాన్ని సందర్శించి సిబ్బంది హాజరు పట్టిక, మూమెంట్ రిజిస్టర్, సిబ్బంది వివరాలు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విధులు సక్రమంగా నిర్వహించని, సమయపాలన పాటించని వారిపై తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విధుల నిర్వహణ ఎవరు నిర్లక్ష్యం చేసినా సహించబోమన్నారు. ఆమె వెంట ఈఓపిఆర్డి గోపాలరావు, ఏవో ఉమా సుందరి ఉన్నారు.





## తల్లికి వందనం వర్తింపు పట్ల ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యం హర్షం

**పాతపట్నం, జులై 27 (వార్త):** పాతపట్నంలోని విక్టరీ పాఠశాలలో నియోజక వర్గ ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలతో శనివారం సమావేశం ఏర్పాటు చేశారు. తల్లికి వందనం పథకం ప్రభుత్వ పాఠశాలల పిల్లలతో బాటు ప్రైవేట్ పాఠశాలల పిల్లలకు కూడా వర్తిస్తుందని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అసెంబ్లీలో ప్రకటించారు. దీనిపై పాతపట్నం నియోజకవర్గ ప్రైవేటు పాఠశాలల యాజమాన్య సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. గతంలో కాకుండా ఇద్దరు పిల్లలున్నా కూడా వారికి ఈ పథకం వర్తిస్తుందని ప్రకటించడం చాలా ఆనందదాయకం అని అధ్యక్షుడు శంకరనారాయణ తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో నడిచే బడ్జెట్ పాఠశాలలు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నాయని అందుకోసం బీయేయెస్ వంటి స్కీములను మరలా పునరుద్ధరించి ప్రభుత్వం ఆదుకోవాలని సంఘ ప్రతినిధి సోమేశ్వరరావు కోరారు. సమావేశంలో విజ్ఞాన్ స్కూల్ పాఠశాల నుంచి గంగాధర్ మాస్టర్, అరుణోదయ స్కూల్ నుంచి విజయ్ కుమార్, క్రెయ్యాన్స్ స్కూల్ నుంచి కోటి మాస్టర్, రవి స్కూల్ ప్రిన్సిపాల్‌తో పాటు ఈశ్వర్, కృష్ణ పాల్గొన్నారు.

## అబ్దుల్ కలాం యువతకు ఆదర్శప్రాయుడు



**బూర్జ, జులై 27 (వార్త):** అబ్దుల్ కలాం యువతకు ఆదర్శప్రాయులని పెద్దపేట ఆర్ట్స్ సంస్థ డైరెక్టర్ నూక సన్యాసిరావు అన్నారు. కార్యాలయంలో డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం సన్యాసిరావు మాట్లాడుతూ డా అబ్దుల్ కలాం ఇస్రో శాస్త్రవేత్తగా, 11వ రాష్ట్రపతిగా అనేక సేవలందించారన్నారు. కార్యక్రమంలో కోఆర్డినేటర్ శంకర్రావు, మన్యం సహజ ఉత్పదాల కంపెనీ సీఈవో మెట్ట రవీంద్ర నాథ్ భట్లు, ఆర్ట్స్ సిబ్బంది పాల్గొన్నిరు.

## రాయితీపై రైతులకు ఎరువులు



**ఇచ్ఛాపురం, జులై 27(వార్త):** ఇచ్ఛాపురం ప్రైమరీ అగ్రికల్చరల్ కోఆపరేటివ్ సొసైటీ వద్ద రైతులకు శనివారం సబ్సిడీ ధర మీద ఎరువులు విక్రయ కేంద్రం ప్రారంభించారు. యూరియా 45 కేజీల బస్తా 266.50, డి.ఏ.పి 50 కేజీల బస్తా 1350లకు అందిస్తామని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు దాసరి రాజు , బీజేపీ అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ బుద్దాల నిర్మల రెడ్డి, పట్టణ తెలుగుదేశం అధ్యక్షుడు కాళ్ళ ధర్మారావు , మండల అధ్యక్షుడు దక్కత శ్రీను పాల్గొన్నారు.

## జేసీని కలిసిన వీఆర్వోలు

**శ్రీకాకుళం టౌన్, జులై 27 (వార్త):** నూతన జాయింట్ కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన ఫర్మాన్ అహ్మద్ ఖాన్‌ను శనివారం వీఆర్వోల సంఘం కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోల సంఘం జిల్లా అధ్యక్షుడు వంజరాపు రమేష్ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.అప్పల నాయుడు, గౌరవ అధ్యక్షుడు ప్రగడ వేణుగోపాలరావు, అసోసియేట్ ప్రెసిడెంట్ శాస్త్రి ప్రసాద్‌లు ఉన్నారు.



Printed and published on behalf of CHOWDARI and printed at RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam. srikakulam dist. ANDHRAPRADESH STATE 532001 published at RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam dist ANDHRAPRADESH STATE 532001 Editor: Chowdari Pramod E-mail:jatheeyavaartha @gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:016413